తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 156

శుక్రవారం 07, నవంబర్ 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

- తిరిగి 12న జరపాలని నిర్ణయం




హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్ లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు

- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని



న్యూఢిల్లీ,నవంబర్6(అక్షర గళం): జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ మిగతా.. 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడ్రోజులు మందు బంద్




హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి మిగతా.. 2లో

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్


- ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు



హైదరాబాద్,నవంబర్6 (అక్షర గళం): తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. మిగతా.. 2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలువబోతున్నాం..

- చిన్న ఏమరపాటు కూడా పనికి రాదు
- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సీఎం దిశానిర్దేశం



హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతో పాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ మిగతా.. 2లో

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్



హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, మిగతా.. 2లో



## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 6(అక్షర గళం): గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని మిగతా.. 2లో



## రేవంత్‌రెడ్డిపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు!

- ముస్లింలపై దాడులు, వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి
- ఈసీ సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, జీవన్‌రెడ్డి, ముస్లిం నేతలు
- సీఈవోకు వేర్వేరుగా ఫిర్యాదు
- తక్షణమే రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి దిగజారి చేస్తున్న ప్రయత్నాలను, కబారు మాటలను పరిశీలించి, వారిపై తగిన చర్యలు తీసుకోవాలి అని సీఈవో తెలంగాణ సుదర్శన్‌రెడ్డిని కోరినట్టు శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా.. 2లో

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సీఎం సిన్హా కారుపై దాడి



పాట్నా,నవంబర్6 (అక్షర గళం): దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ మిగతా.. 2లో



## ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా..!

- రేవంత్ ఎన్టీఆర్ విగ్రహ ప్రకటనపై మండిపడ్డ బీఆర్ఎస్
- గోపీనాథ్ అసలుసిసలు ఎన్టీఆర్ అభిమాని అన్న పువ్వాడ, నామా

హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతోనే ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నాడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్‌తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. అన్ని వర్గాలకు గుర్తింపు ఇచ్చినట్లే కమ్మ సామాజికవర్గానికి కూడా కేసీఆర్ మంచి గుర్తింపు ఇచ్చారు. రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ అవకాశాలు చాలా ఇచ్చి ప్రోత్సహించారు. సినీ నటుడు కృష్ణ చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని చెప్పిన మహనీయుడు కేసీఆర్. ఇవాళ ఎన్నిక వచ్చిందని ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు అని మాజీ మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఎన్టీఆర్ పేరు రేవంత్ మిగతా.. 2లో



## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది!

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే మిగతా.. 2లో

## టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా!

- నేను హిందువును... టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపర్చను
- మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం
- గోపీనాథ్ తల్లి చెప్పిన మాట ఇది
- రేవంత్‌కు దమ్ముంటే....గోపీనాథ్ చావుపై సమగ్ర విచారణ జరిపించాలి
- కేటీఆర్‌కు వావి వరసల్లేవు.... చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు
- సీఎం పదవి కోసం ఏమైనా చేసే రకం
- కవిత... మీ తండ్రి వద్దకు పోయి అప్పుడప్పుడు బాగోగులు చూసుకో
- రాష్ట్రంలో ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు
- ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్... వాళ్లతో జాగ్రత్త
- పొరపాటున కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త
- కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే రూ.9 వేల కోట్లపైనే సీబీఐ విచారణ ఎందుకు కోరినట్లు?
- రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?
- లక్ష ఓట్ల కోసం ఒవైసీ సంకుతున్న కాంగ్రెస్
- రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు



వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు
- టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డిని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు
- అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా?
- ఒవైసీ సొదురులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా?
- జూబ్లిహిల్స్ హిందువులారా... 70 శాతం ఓట్ల సత్తా ఏందో చూపించండి

హైదరాబాద్,నవంబర్ 6(అక్షర గళం): "ఓట్ల కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకుని, నమాజ్ చేస్తూ డ్రామాలాడుతున్నరు. మిగతా.. 2లో

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారా హిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా..!

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదని నిలదీశారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడుసార్లు గోపీని ఆదరించినట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదారాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా? ఖమ్మంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్‌పై రాశాం. ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను తొలగించారు. ఇవాళ ఉప ఎన్నిక కోసం ఎన్టీఆర్ విగ్రహం అని మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు అని మాజీ ఎంపీ నామా పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలి. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నాం. మాగంటి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని నామా నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఇక్కడ స్థిరపడ్డ పక్క రాష్ట్రాల వారిని అక్కున చేర్చుకున్నాడు. రామోజీ రావును పక్కా రాష్ట్రం పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తే, నా రాష్ట్రం నుండి ఎవరిని అరెస్టు చేయడానికి వీలు లేదని, రామోజీ రావు మీద చెయ్యి కూడా పడకుండా కేసీఆర్ అడ్డుకున్నాడు అని నామా నాగేశ్వర్ రావు తెలిపారు.

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్



నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

## రేవంత్‌రెడ్డిపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు!

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింపై చేసిన దాడులు, వ్యాఖ్యలపై గురువారం ఈసీకి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. ఈ మేరకు సీఈవో తెలంగాణ సుదర్శన్‌రెడ్డిని ఫిర్యాదు కాపీ అందచేసినట్టు పేర్కొన్నారు. అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్ పార్టీ ఒక చారిత్రక బాధ్యతను నిర్వహించింది. తెలంగాణ ప్రజలు 60 సంవత్సరాలు పడిన గోసను, అన్యాయం, అవమానం, అవహేళనకు గురైన తెలంగాణ జాతిని విముక్తి చేసింది, దానికి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దేశానికే ఆదర్శవంతమైన పాలను అందించింది ' అని కొనియాడారు.

ఎవరు ఊహించని విధంగా తెలంగాణ వచ్చిన తర్వాత, అనేక కార్యక్రమాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందని, ప్రజా జీవితాలలో వెలుగులు నింపిన పార్టీ బీఆర్ఎస్ అని కొనియాడారు. ఆరోజు పోరాటం చేసి, ఆ తర్వాత మార్పును తీసుకురావడంతో పాటు, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండి, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోసం అనుక్షణం కోసం నిలదీస్తున్నదీ కూడా ఈ బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. అలాంటి చరిత్ర ఉన్న పార్టీని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికలో పార్టీ ఓడిపోతుందన్న భయంతో, ఆ తర్వాత తన పదవికి గండం ఉంటుందన్న ఆందోళన చెందుతూ, రేవంత్‌రెడ్డి చాలా కబారు వ్యాఖ్యలు చేస్తున్నరని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, పథకాలు పోతాయని బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌ను పెట్టిందే తెలంగాణ ప్రజల కోసం అసలు బీఆర్ఎస్ పార్టీని పెట్టిందే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజలను కన్న తల్లిలాగా చూసుకోవడం కోసమన్నారు. అలాంటి ఏకైక పార్టీకి అధినేత కేసీఆర్ అని పేర్కొ న్నారు. రాష్ట్రంలో వేటగాడి తీరు తలపిస్తోందని దుయ్యబట్టారు. వేటలో భాగంగా, ముందుగా గింజలు వేసి, ఆ పైన వల వేసి, పిట్టలు రాగానే పట్టుకుని పోతడు అని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఎన్నికల సందర్భంగా మాట్లాడే మాటలు, ఇచ్చే హామీలు ఆ రకంగా ఉన్నాయి కాబట్టే, ఈ రెండు సంవ త్సరాల కాంగ్రెస్ పాలన నిర్వాకం వల్ల ప్రజల్లో పెల్లుబికుతున్న వ్యతిరేకత, జూబ్లీహిల్స్‌లో ఎదురుకాబోతున్న వ్యతిరేత భయానికే, రకరకాలైన సర్కస్ ఫీట్లు చేస్తున్నాడు అని దుయ్యబట్టారు. కల్లుతాగిన కోతిలా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి గురించి ఎన్నికల కమిషన్ దృష్టికి అనేక విషయాలు తీసుకువచ్చి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె రవికుమార్, రామచంద్రు నాయక్ పాటు పలువురు ముస్లిం నాయకులు సల్మాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది!

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలున్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు.

## టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా!

(మొదటి పేజీ తరువాయి)

మళ్లా చెబుతున్నా.. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. ఒకవేళ టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే నా తల నరుక్కుంటా. టోపీ మాత్రం పెట్టను" కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో నిర్వహించిన సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై సంజయ్ మాటల తూటాలు పేల్చారు. "కాంగ్రెసోళ్లను చూస్తుంటే అనుమాన మొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే..."అంటూ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం వెనుక మాజీ మంత్రి కేటీఆర్ హస్తం ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. "ఇది నా మాట కాదు. గోపీనాథ్ తల్లి చెప్పిన మాటనే చెబుతున్నా. సీఎం రేవంత్ రెడ్డికి ఏ మాత్రం పౌరుషమున్నా గోపీనాథ్ మరణంపై సమగ్ర దర్యాప్తు చేయించాలి. కేటీఆర్ ను బొక్కలో వేసి థర్డ్ డిగ్రీ విచారణ చేయాలి. అప్పుడే వాస్తవాలు బయటపడతాయి"అని వ్యాఖ్యానించారు. వేలాది మంది హాజరైన ఈ సభలో బండి సంజయ్ ఇంకా ఏమన్నారంటే...

మేం మీటింగ్ పెట్టుకుంటాం... ఎవరికెందుకు నొప్పి? అనుమతి ఇచ్చి రద్దు చేస్తారా. మీ పర్మిషన్ సంకలో పెట్టుకోండి. పాతబస్తీలోనే సభ పెట్టి సత్తా చూపినం... ఈ బోరబండ మాది. బరాబర్ సభ పెడతం. కాషాయ జెండాను రెపరెపలాడిస్తాం. కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకున్నరు. నమాజ్ పేరుతో డ్రామాలాడుతున్నరు. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే తల నరుక్కుంటా. కాంగ్రెసోళ్లు అనుమానమొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే... బండి సంజయ్ ను ఆపడం మీ తరం కాదు.. ఇది మీ అయ్య జాగీరా? కేసీఆర్ గడీలు బద్దలు కొట్టి ఫాంహౌజ్ కొట్టింది మేం.

కేసీఆర్ పెద్ద మూరుడు.. ఆయన కొడుకు ఇంకా మూరు?డు. ఈమధ్య జనతా గ్యారేజ్ డైలాగ్ కొడుతున్నడు. మూడేళ్ల తరువాత వాళ్ల అయ్య బయటకు వస్తడట. సీఎం అయితడు. జనం చస్తుంటే రాడు.. రైతులు అల్లాడుతుంటే రాడు. యాక్సిడెంట్స్ అయి జనం పోతుంటే రాడు... ఇగ సీఎం ఎక్కడైతడు? అసలు కేటీఆర్ కు తండ్రి సీఎం కావాలనే ఆశ లేనేలేదు....తండ్రిని పక్కకు తోసి ఎప్పుడెప్పుడు సీఎం కావాలని చూస్తున్నడు కేటీఆర్ కు వావి వరసల్లేవు. చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు. హింస పెట్టిండు.. కల్వకుంట్ల కవిత.... అంతో ఇంతో తల్లిదండ్రులను మంచిగ చూసుకునేది ఆడపిల్లలే... మీ అన్న, మీ బావ, మీ బాబాయి కొడుకుతో జాగ్రత్త.... అప్పుడప్పుడు కేసీఆర్ దగ్గరకు వెళ్లి బాగోగులు చూసుకో...

ప్రజలు అల్లాడుతుంటే ఓదార్చింది మేం... రైతుల బాధను పంచుకుంది మేం.. ఈ రెండేళ్లలో కేసీఆర్, ఆయన కొడుకు ఎన్నడైనా వచ్చాడా? అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కనువిప్పు కావాలి. మాగంటి గోపీనాథ్ చావుకు కారణం కేటీఆరేనని ఆమె తల్లే చెబుతోంది. అందుకే నేను డిమాండ్ చేస్తున్నా. గోపీనాత్ మరణంపై విచారణ జరపాలి. రేవంత్ రెడ్డి... నీకు రోషం, పౌరుషం ఉంటే విచారణ జరపాలి. ట్విట్టర్ టిల్లును లోపలేసి థర్డ్ డిగ్రీ చేసి విచారణ జరపాల్సిందే. బోరబండలో కాంగ్రెస్ రెండేళ్లలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారా? రోడ్డు విస్తరణ చేయాలని ఇండ్లు కూల్చిన కాంగ్రెసోళ్లు... అక్కడ ఎంఐఎం షాపులు మాత్రం కూలగొట్టడం లేదు. విస్తరణ జరపడం లేదు. బీజేపీ అధికారంలోకి వస్తే బుల్డోజర్లు పెట్టి వాటిని కూల్చివేయిస్తా. ప్రజలంతా సమస్యలపై మాట్లాడాలని చెబుతుంటే.. బీఆర్ఎసోళ్లు మాత్రం ఖబరస్తాన్ కడతామని మాట్లాడుతున్నరంటే ఏమనాలి? కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు దోచుకున్నరు. ఫార్ములా ఈ రేసు పేరుతో దండుకున్నరు. వాళ్లను ఓడిస్తే... పరిస్థితి మారిందా? ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు

ప్రజలారా....ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్... వాళ్లతో జాగ్రత్త. వాళ్లతో జత కొడుతున్న కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త. 6 గ్యారంటీలను అమలు చేస్తామని మాట ఇచ్చిన తప్పిన సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తానన్న రేవంత్ రెడ్డి .... రూ.9 వేల కోట్ల అవినీతిపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాసిండు. ఎవరిని కాపాడేందుకు లక్ష కోట్ల అవినీతిపై విచారణ అడగడం లేదు?

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న పార్టీలు ఏవైనా ఉన్నాయంటే అవి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. హైదరాబాద్ లో అంతో ఇంతో అభివ్రుద్ధి జరుగుతోందంటే అది మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులేజ నేను సవాల్ చేస్తున్నా... హైదరాబాద్ అభివ్రుద్ధిపై లెక్కా పత్రంతో చర్చించేందుకు మేం సిద్ధం. మేం అభివ్రుద్ధి గురించి మాట్లాడుతుంటే వాళ్లు మతం గురించి మాట్లాడుతున్నరు. వాళ్లవి లక్ష ఓట్లు మాత్రమే... మరి మన ఓట్లు 3 లక్షలు ఓట్లు. కానీ వాళ్ల ఓట్ల కోసం ఒవైసీ సంకనాకుతున్నరు. రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు

ఒక వర్గం ఓట్ల కోసం టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డి ని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు. రేవంత్ టోపి పెట్టుకుంటే పక్కనే ఉన్న అజహరుద్దీన్ కూడా ఓట్ల బిచ్చగాళ్ల లెక్క చూసి నవ్వుతున్నడు. అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా? నీకు దమ్ముంటే...ఒవైసీ సొదురులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా? జూబ్లీహిల్స్ ఓటర్లరా... 30 శాతం ఓట్ల కోసం 70 శాతం ఓట్లను పక్కనపెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి.

హిందువులారా... మీరంతా ఓటు బ్యాంకుగా మారి మీ సత్తా చాటండి. ముస్లింల ఇండ్లకు పోయి మిక్సర్, గ్రైండర్, కుట్టు మిషన్లు ఇస్తూ దండం పెడుతున్నరు. హిందువులను మాత్రం పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి 40 వేల బురఖాలను తెప్పించాడట. బురఖాలు వేయించి దొంగ ఓట్లు వేయించుకుని గెలవాలని చూస్తున్నడు. ఎన్నికల కమిషన్ ను కోరుతున్నా.... మీరు దొంగ ఓట్లపై నజర్ పెట్టండి. రాముడి వారుసులైన బీజేపీకి ఓటేయాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరుతున్నా. 3 లక్షల మంది హిందూ ఓటర్లంతా ఒక్కటైతే ఎట్లా ఉంటదో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రుచి చూపించండి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను చూస్తుంటే నా రక్తం మరుగుతోంది. చార్మినార్ పై కాషాయ జెండా ఎగరేసేదాకా పోరాడతా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే హిందువుల బతుకులు బర్బాద్ కాక తప్పదు. నిజామాబాద్ లో కానిస్టేబుల్ ను చంపిన రియాజ్. డీసీపీ చైతన్యపై దాడి చేసింది అన్సారీ. గోరక్షకుడు సోనూసింగ్ పై కాల్పులు జరిపింది ఇబ్రహీం. వీళ్లంతా ఎవరో మీకు తెలుసు. ఇప్పుడే ఇట్లుంటే... పొరపాటున మళ్లీ కాంగ్రెస్ గెలిస్తే హిందువుల పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించండి. కాంగ్రెస్ గెలిస్తే మీ బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లే నవీన్ ఖాన్, సునీతా మేరీని గెలిపిస్తే మీ బస్తీలు ఖబరస్తాన్లు అవుతాయ్. బక్రీద్ వస్తే మీ గల్లీలన్నీ రక్తపుటేరులైతయ్. భారత్ ను ఇస్లాం దేశంగా మార్చాలని ఒవైసీ కుట్ర చేస్తుంటే... దేశాన్ని అగ్రరాజ్యంగా మార్చి వికసిత్ భారత్‌గా మార్చాలని మోదీ కష్టపడుతున్నడు. హిందూ రాజ్యం కావాలా? రామ రాజ్యం కావాలా? ఆలోచించండి.

## వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడ్రోజులు మందు బంద్

(మొదటి పేజీ తరువాయి)

లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

(మొదటి పేజీ తరువాయి)

తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలువబోతున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్‌లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561(మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం.

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరపున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్టక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్టక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com



అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్

# నవీన్ యాదవ్‌కు మెజార్టీ కోసమే ప్రచారం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్



**వెల్దండ, నవంబర్ 06 (అక్షర గళం):** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు ఖరారు అయినట్లేనని మెజార్టీ కోసమే ప్రచారం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూడవత్ మోతిలాల్ నాయక్ అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం గురించి గురువారం ఆయన మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిని బ్రష్టు పట్టించారని, కారు ఇక షెడ్డుకేనని ఆయన మాట్లాడారు.నవీన్ యాదవ్ 50 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు




# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతని అత్యధిక మేజార్టీతో గెలిపించాలి

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**జూబ్లీహిల్స్, నవంబర్ 06, (అక్షర గళం):** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా దివంగత మాగంటి గోపినాథ్ భార్య బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి మాగంటి సునీత కి ఓటు వేయాలని కోరుతూ గురువారం ఉదయం బోరబండ డివిజన్ లో ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై కురుమూర్తి లి

**వెల్దండ నవంబర్ 06(అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నంత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై కురుమూర్తి ఈ సందర్భంగా ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు



ఫోన్ చేస్తే వ్యక్తిగత సమాచారం చెప్పొద్దన్నారు ఆధార్ కార్డు నెంబర్ ఫోన్ నెంబర్ బ్యాంక్ ఖాతా నెంబర్ ఓటీపీలను చెప్పొద్దని కోరారు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ఎస్సై కురుమూర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది నవీన్ యాదవ్ రఘు గౌడ్ శివ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాబాట

**వెల్దండ, నవంబర్ 06(అక్షర గళం):** విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజావాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్ ఈ) కె. వెంకట నరసింహారెడ్డి స్పష్టం చేశారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో





క్షేత్రస్థాయిలో భాగంగా ఆయన పలు వీధుల్లో పర్యటించారు. ఆయా కాలనీవాసులను పలు విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కొన్ని సమస్యలను విద్యుత్ శాఖ అధికారి వెంకట నరసింహారెడ్డికి వివరించారు. వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో వున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ వినూత్నంగా ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన చెప్పారు. ఎక్కడ విద్యుత్ సమస్యలు ఉన్న తమ సిబ్బంది దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. వారంలో మంగళ, గురు, శని వారాల్లో ఉదయం 7:30 నుండి 8:30 వరకు ఈ ప్రజా బాట నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఏఓ పార్థసారథి, లైన్ మెన్ లక్ష్మణ్ నాయక్ లస్కర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ కాలనీవాసులు సుధా లక్ష్మయ్య, శ్రీశైలం, మదన్, రవి, ముత్యాలు, లక్ష్మయ్య, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

● అగస్టు 25వ తేదిన కూల్చివేసిన షెడ్ నిర్మాణం..



● ప్రస్తుతం పూర్తవుతున్న షెడ్ నిర్మాణం.



# కాసులిస్తే ప్రభుత్వ స్థలాన్ని రాసిచ్చేలా మారిన శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు..

- ◆ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై తీవ్ర అవినీతి ఆరోపణలు వస్తున్న చర్యలు శూన్యం..
- ◆ మియాపూర్ వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలం.

**మియాపూర్,నవంబర్ 06(అక్షర గళం):**

రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు ఏంత పెద్ద అక్రమ నిర్మాణమైన వెంటనే సక్రమంగా మారిపోతుంది. అధికారుల చేతులు తడిపితే సరిపోతుంది దానిపై ఎన్నీ ఫిర్యాదులు వచ్చిన దాని వైపు కన్నెత్తి చూడరు. దీనికి ఉదాహరణే మియాపూర్ వివాదాస్పద స్థలంలోని ఓ అక్రమ షెడ్ నిర్మాణం.. గతంలో ఇది అక్రమ షెడ్ నిర్మాణమని గుర్తించిన శేరిలింగంపల్లి అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ప్రస్తుతం ఇదే షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేసుకొని ఓ బైక్ మెకానిక్ షాప్ నిర్వహణ కోసం సిద్ధమైంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండలం మియాపూర్ ప్రశాంత్‌నగర్‌లోని సర్వే నెంబర్ 100 వివాదాస్పద ప్రభుత్వ భూమిపై ప్రస్తుతం సుప్రీం కోర్టులో కేసు నడుస్తుంది. ఈ స్థలంలో ఏలాంటి నిర్మాణాలకు జీహెచ్ఎంసీ అనుమతులు ఇవ్వడం లేదు. ప్రశాంత్‌నగర్ హనుమాన్ దేవాలయం వెళ్లే రోడ్డులో ఓ భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుంది. దీనిపై ఫిర్యాదులు రావడంతో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు అక్రమ షెడ్ నిర్మాణంగా పేర్కొంటూ అగస్టు 25వ తేదిన జేసీబీ సహాయంతో కూల్చివేశారు.

### అప్పుడు అక్రమ షెడ్ నిర్మాణం ఇప్పుడు సక్రమంగా మారింది..

కొన్ని రోజుల పాటు వేచి ఉన్న షెడ్ నిర్మాణదారుడు తిరిగి షెడ్? నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇదే విషయంపై తిరిగి అధికారులకు ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తాం.. చర్యలు తీసుకుంటాం అంటూ రోజులు గడిపారు. షెడ్ నిర్మాణం పూర్తి అవుతున్న తరుణంలో స్థానికులు దీనిపై చర్యలు తీసుకోరా అని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనుని అడిగితే హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసుకోండి అంటూ ఉచిత సలహాలు ఇస్తుండడం గమనార్హం.

### సర్వే నెంబర్ 100లో అనేక అక్రమ షెడ్ నిర్మాణాలు.. అయినా చర్యలు తీసుకోని అధికారులు..

వివాదాస్పద సర్వే నెంబర్ 100లోని ప్రభుత్వ భూమిపై ప్రస్తుతం కోర్టు కేసు ఉండగా, ఇందులో ఏలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు ఉన్నాయి. కానీ స్థానిక ప్రజాప్రతినిధి అండ చూసుకొని నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. విచ్చల విడిగా షెడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై రెవెన్యూ అధికారులకు ఎన్నీసార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు.

### రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై అవినీతి ఆరోపణలు.. అయినా చర్యలు శూన్యం.?

శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా శేరిలింగంపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనుపై భారీగా అవినీతి అరోపణలు వస్తున్న ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు ఉన్నాయి. ఇతను వివాదస్పద భూముల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు, వాణిజ్య షెడ్డు నిర్మాణాల వద్ద లక్షల్లో వసూళు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. శేరిలింగంపల్లిలో అనేక ప్రభుత్వ భూములు ఒకవైపు అన్యాక్రంతం అవుతున్నా రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు అనే వాదనలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులకు కాసులిస్తే చాలు ప్రభుత్వ స్థలాన్ని రాసిస్తారు అనే విధంగా అధికారుల తీరు మారిందని అపవాద ఉంది. అధికారులను ప్రసన్నం చేసుకొని చేయి తడిపితే చాలు ఏలాంటి అక్రమ నిర్మాణం అయినా సక్రమంగా మారిపోతుందని, అటు వైపు కన్నెత్తి చూడరని మియాపూర్? ప్రశాంత్‌నగర్‌లోని అక్రమ షెడ్ నిర్మాణాలను చూస్తే అర్థమవుతుంది.

# కాంగ్రెస్ పాలనలోనే పేదల సంక్షేమం

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, నవంబర్ 06 (అక్షర గళం):** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం యూసుఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరిలో ఆమనగల్లు , కడ్తాల్ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని వర్గాల ప్రజల కోసం పని చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి నాటి సీఎం కేసీఆర్ కుటుంబం, ఆయన మంత్రులు రాష్ట్రాన్ని యథేచ్ఛగా దోచుకున్నారన్నారు. మరోవైపు బీజేపీ కుల ప్రాతిపదికపైన పరిపాలించే పార్టీ అని ఆయన అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాల కారణంగా హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అంతిమ విజయమని, విపక్షాలను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, రవికాంత్ గౌడ్



ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కడమోని శ్రీశైలం, డైరెక్టర్ చేగురి వెంకటేష్, వెంకట్ రెడ్డి, అంజన్ రెడ్డి, మహేందర్ గౌడ్, పర్వతాలు, శ్రీను నాయక్, గాజుల రమేష్, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, హరిలాల్, పులికంటి మైసయ్య, రామక్రిష్ణ, పత్య నాయక్, జైపాల్, బద్ది వెంకటేష్, రాజ్య నాయక్, పత్య తదితరులు పాల్గొన్నారు.

### నవీన్ యాదవ్‌కు మద్దతు పలికిన రహమత్ నగర్ పద్మశాలి సంఘం నాయకులు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న పద్మశాలీలు విస్తృతంగా ప్రచారం చేసి భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్, ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి కోరారు. పద్మశాలి సమన్వయ కర్తలు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మాజీ కౌన్సిలర్ పుంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు. రహమత్ నగర్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కొంగరి శేఖర్, కోశాధికారి గోపు రవికుమార్, ఉపాధ్యక్షులు క్యామ పుల్లయ్య, ముఖ్య సలహాదారులు నామాల సుభాష్, జాయింట్ సెక్రటరీ ఉస్కమూరి మనోహర్, ఆడిటర్ పెండెం లక్ష్మయ్య, ఆర్గనైజర్స్ ఎలికంటి నరేందర్, నామాల అశోక్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## - జిల్లా వైద్య అధికారిని లలిత

**ఆమనగల్లు, నవంబర్ 06 (అక్షర గళం):** వాతావరణ మార్పులతో వ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారిని లలిత అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్.గీత తో కలిసి సందర్శించారు. ఆస్పత్రిలోప్రజలకు అందుతున్న సేవలు,మందుల నిల్వలు, రోగుల వివరాలను స్థానిక వైద్యులతో సమీక్ష నిర్వహించి జిల్లా వైద్యాధికారి.లలిత మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్య రంగంను బలోపేతం చేస్తు ప్రజా సంక్షేమమే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మేరకు వైద్యులను,సిబ్బందిని, మందులను కూడా అందుబాటులో ఉంచామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఆసుపత్రిలోని పలు రికార్డులతో పాటు ల్యాబ్, ఫార్మసీ,వార్డులను పరిశీలించారు. వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటిస్తూ ప్రజల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సేవలందించాలన్నారు. ల్యాబ్‌ల్లో పరీక్షలు,ఫార్మసీల్లో మందుల నిల్వలు,అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో అన్ని సేవ కార్యక్రమాల్లో ముందంజ ఉండాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి అక్రమ్, డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున బేగం, వైద్యులు మంజులా



దేవి, నాగరాజు, డెంటల్ వైద్యాధికారి జయ శ్రీ, హెడ్ నర్స్ యేసుమణి, హెచ్ఈఓ తిరుపతి రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, దేవేందర్, సాయి లక్ష్మి, కృష్ణ లీల, మధు, ఫార్మాసిస్ట్ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, వైద్య సిబ్బంది మునీర, గోపాల్ రెడ్డి, హనుమంతు గుజ్జరి శ్రీను, సురేష్, మంగ తదితరులు ఉన్నారు.



# ఖోఖో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన ఎలైట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్

**వెల్దండ నవంబర్ 06 (అక్షర గళం):** కల్వకుర్తి పట్టణం బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్లో గత 12 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన శిబిరం. శిక్షణ పొందిన ఖోఖో క్రీడాకారులు స్టేట్ మీట్ కు వెళ్తున్న విద్యార్థులకు గురువారం సాయంత్రం దుస్తులను పంపిణీ చేసిన ఎలైట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన ఎలైట్ ఇండియా ప్రాజెక్ట్ లిమిటెడ్ వారికి మహబూబ్నగర్ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విలియం ఆర్గనైజర్ గోకమళ్ళ రాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎలైట్ ఇండియా ఎండి నాగరాజు మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన విధంగా తోడ్పాటు అందించడమే లక్ష్యం అని అన్నారు. సామాన్యులకు సరసమైన ధరలలో మా ప్రాజెక్టులో ప్లాట్లు లభించును అని తెలిపారు. రాష్ట్రస్థాయిలో క్రీడాకారు లు మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఆయనతోపాటు ఎలైట్ కంపెనీ సీఎండీ రమేష్ యాదవ్, రాజేందర్, నాగేష్ ,బాలరాజు మరియు బండ మండల బిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, డొక్కా లింగమయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం ఖాయం

**- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గండికోట రాజు**



**వెల్దండ, నవంబర్ 06 (అక్షర గళం):** జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం ఖాయం బిఆర్ఎస్ యువ నాయకుడు గండికోట రాజు అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే100 రోజులలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నా రు.కాంగ్రెస్ పార్టీ చరిత్ర నే ప్రజలను మోసం చేసే పార్టీ అని అన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించ డానికి జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.మాగంటి సునీత విజయం ఎవరు ఆపలేరని అన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలి

**చెకుముకి సైన్స్ సంబరాలగోడపత్రిక ఆవిష్కరణలో కీసర ఎంఈఓ జమదగ్ని**

**కీసర,నవంబర్ 06, (అక్షర గళం) :** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలి అన్ని చెకుముకి గోడపత్రిక ఆవిష్కరణ లో కీసర ఎంఈఓ జమదగ్ని అన్నారు. కీసర మండల విద్యాశాఖ కార్యాలయంలో "చెకుముకి" సైన్స్ సంబరాల 2025 గోడపత్రికను ఆవిష్కరణ కార్యక్రమంలో కీసర ఎంఈఓ జమదగ్ని మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు దిశగా చెకుముకి వేదిక సానుకూల పాత్ర పోషిస్తోంద




న్నారు. పాఠశాల స్థాయిలో గోడపత్రికలు, సైన్స్ ఫెయిర్‌లు, ప్రతిభా పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ప్రతిభ వెలికితీయవచ్చని పేర్కొన్నారు.జెవివి నాయకులు శేషగిరిరావు మాట్లాడుతూ.. చెకుముకి పరీక్షలు నిర్వహిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్న అన్నారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21 న నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జెవివి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలి

**- బెజ్జంకి ఎస్ఐ సౌజన్య**

**హైదరాబాద్, నవంబర్ 06, (అక్షర గళం):** ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని బెజ్జంకి ఎస్ ఐ సౌజన్య అన్నారు. బెజ్జంకి మండలం జేడ్పీహెచ్ఎస్ రేగులపల్లి, విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి వివరించారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దన్నారు. విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్ ఐ సౌజన్య , లిసిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న కేసులను సమర్థవంతంగా పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,**

**జోగులాంబ గద్వాల్ , నవంబర్ 06, (అక్షరగళం):** జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత న్యాయాధికారులతో సమన్వయం పెంచి బాధితులకు వేగంగా న్యాయం చేకూరే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఎస్పీ , పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల స్థితిని పరిశీలించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ లో పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్న చిన్న వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించడం సమాజానికి మేలు చేస్తుందని ఎస్పీ అన్నారు. అదేవిధంగా క్రిమినల్ కేసుల్లో నిందితులపై దృఢమైన ఆధారాలతో త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుని కన్విక్షన్ రేటును పెంచాలని సూచించారు. కేసుల పురోగతిని నిరంతరం పరిశీలించి, అవసరమైతే ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే మన ప్రధాన బాధ్యత అని ఎస్పీ అన్నారు,ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల్ – అలంపూర్ – శాంతినగర్ సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో పాటు డి.సి.ఆర్.బి ఎస్సై బి. స్వాతి , సిబ్బంది పాల్గొన్నారు.






# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే... ఆందోళన బాట తప్పదు

**◆ టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం**

**హైదరాబాద్ నవంబర్ 06, (అక్షరగళం):** ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, ఏమి చేయలేదన్నారు. . గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల దాగజారుడు మాటలు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయం : ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**జూబ్లీహిల్స్, నవంబర్ 06, (అక్షర గళం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నేతలు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ లోని మూసాపేటలో ఓ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన రేండేళ్లలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ఉమ్మడి పాలనలో ఏ ముఖ్యమంత్రి చేయని అప్పులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని, ఆయన చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదికి రూ. 75 కోట్ల వడ్డీలు చెల్లిస్తుందని చెప్పారు. సీయం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యలు బావదారిద్ర్యం, దివాలాకోరుతనాన్ని చాటుతున్నాయని





మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, వేల కోట్ల రూపాయలు అడ్డగోలుగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఆరాచక పాలన చేసిన కేసీఆర్ కుటుంబానికి ఓటు అడిగే హక్కు లేదని తేల్చి చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయడమే కాకుండా.. ఇంటింటికి తిరుగుతూ.. నవీన్ యాదవ్ కు మద్దతుగా నిలబడి ఓట్లు వేయించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం

- **మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా**
- **సీసీఐ కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలి**

**ఆమనగల్లు, నవంబర్ 06 (అక్షర గళం):** ప్రజాపాలనలో రైతు సంక్షేమమే ధ్యేయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అన్నారు. సీసీఐ కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలని, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, దళారులకు విక్రయించి మోసపోవద్దని ఆమె పేర్కొన్నారు. గురువారం ఆమనగల్లు మండలం ఆకుతోట పల్లి పరిధిలోని ఎన్.డీ.టీ కాటన్ ఇండస్ట్రీస్ మిల్లులో సీసీఐ కేంద్రాన్ని మార్కెట్ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, పల్లె జంగయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మిల్లు యజమాని ఎన్. వంశీ లతో కలిసి చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు పత్తి దిగుబడి తక్కువగా వచ్చినా, సాధారణ తేమ శాతం ఉండడంతో ఇబ్బందులు పడుతుంటారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పత్తిని సీసీఐ కేంద్రాల్లో విక్రయించి లాభపడాలని అన్నారు. గ్రామీణ రైతులు అనువుగా అమ్ముకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని, గ్రామీణ ప్రాంత రైతులు దళారులకు విక్రయించి నష్టపోకుండా, సీసీఐ కేంద్రానికి అమ్ముకోవాలని పేర్కొన్నారు. పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 శాతం ఉండేలా చూసుకోవాలని, పత్తిని ఆరబెట్టి తీసుకురావాలని



తెలిపారు. రైతులు మార్కెంటింగ్ అధికారులు ఏర్పాటు చేసిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని సీసీఐ కేంద్రానికి తరలించాలని తెలిపారు. ఆయా మండలాలల్లో వ్యవసాయ అధికారులకు సూచనలు అందించామని, వారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి, సీపీఓ రాజీవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ షఫీ, కుమ్మరి సత్యం, రాములు, తిరుపతి రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంతి రెడ్డి శంభి రెడ్డి అడుగుజాడల్లో చివరి శ్వాస వరకు నడిచిన యోధురాలు తిరుపతమ్మ


**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొపోజు సూర్యనారాయణ**

**సూర్యపేట, నవంబర్ 06, (అక్షర గళం):** రజాకార్ల ఆకస్మిక దాడిని తిప్పి కొట్టడంలో వీర మరణం పొందిన దొంతి రెడ్డి శంభి రెడ్డి అడుగుజాడల్లో చివరి శ్వాస వరకు నడిచిన యోధురాలు తిరుపతమ్మ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొపోజు సూర్యనారాయణ అన్నారు. హైదరాబాదులో అపోలో హాస్పిటల్ లో దొంతి రెడ్డి తిరుపతమ్మ బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన ఆమెకు జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ పొందుతూ సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామంలో తన పుట్టినింట్లో జీవితాన్ని కొనసాగిస్తూ పశ్యకన్నమ్మ



సహచర్యం ,బంధు వర్గం ,గ్రామ ప్రజల మధ్య సత్సంబంధాలను కలిగి ఉండి ఆదర్శ మహిళగా జీవితాన్ని కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొఫ్పొజు సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఎం వెంకటేశ్వర్లు, మునగాల మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, హుజూర్నగర్ ప్రభుత్వ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ వేమారెడ్డి ,ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి అరుణ, చింతకుంట్ల విజయ ప్రమీల దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొంతి రెడ్డి శంభిరెడ్డి,చింతకుంట్ల కోటిరెడ్డి,శంబిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడిపూజ మహోత్సవం

**కూకట్‌పల్లి, నవంబర్ 06, (అక్షర గళం):** కూకట్ పల్లీ లోని శంషీగూడ నక్షత్ర రూప ధర్మశాస్త్ర దేవస్థానంలో బుధవారం రాత్రి హరి హర పుత్ర అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖండ నిష్టాపరులు, అఖిలభారత అయ్యప్ప స్వామి సేవ సంఘం కార్యదర్శి మన్యశ్రీ అరుణ్ గురు స్వామి స్వర్ణ కరకమలములచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మహా పడిపూజ భజనాదికములో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనమును గావించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక మహోత్సవాలు సమాజంలో భక్తి, సదాచారం, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. అయ్యప్ప స్వామి భక్తుల నియమ నిష్ఠలు, సేవా భావం అందరికీ ఆదర్శప్రాయమైనవన్నారు.

నేటి తరానికి కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక దిశలో ప్రేరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు జె. భాస్కర్ గురుస్వామి, ఆలయ పూజారులు, భజన మండలి సభ్యులు, అయ్యప్ప సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొని మహా పడిపూజను విజయవంతంగా నిర్వహించారు.

# విద్యార్థులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**- సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్**

**సిద్దిపేట, నవంబర్ 06, (అక్షర గళం):** విద్యార్థులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సిద్దిపేటలో బాలురు , బాలికలకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు చట్టబద్ధంగా లైసెన్స్ పొంది మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. చిన్న తప్పిదం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్‌ను గౌరవించి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, రాంపల్లి గ్రామానికి చెందిన పెద్దమనిషి బాల మల్లయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అధికారులు సూచించిన విధంగా ప్రతి విద్యార్థి కూడా రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసులను సమర్థవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**

**జోగులాంబ గద్వాల్ , నవంబర్ 06, (అక్షరగళం):** జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత న్యాయాధికారులతో సమన్వయం పెంచి బాధితులకు వేగంగా న్యాయం చేకూరే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఎస్పీ , పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల స్థితిని పరిశీలించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ లో పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్న చిన్న వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించడం సమాజానికి మేలు చేస్తుందని ఎస్పీ అన్నారు. అదేవిధంగా క్రిమినల్ కేసుల్లో నిందితులపై దృఢమైన ఆధారాలతో త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుని కన్విక్షన్ రేటును పెంచాలని సూచించారు. కేసుల పురోగతిని నిరంతరం పరిశీలించి, అవసరమైతే ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే మన ప్రధాన బాధ్యత అని ఎస్పీ అన్నారు, ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల్ - అలంపూర్ - శాంతినగర్ సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో పాటు డి.సి.ఆర్.బి ఎస్సై బి. స్వాతి , సిబ్బంది పాల్గొన్నారు.

# 8న వారణాసి పర్యటనకు ప్రధాని

**4 కొత్త వందేభారత్‌లను ప్రారంభించనున్న మోడీ**



**న్యూఢిల్లీ,నవంబర్6(అక్షర గళం):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 4 కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ రైళ్లు బనారస్-ఖజురహో,లఖ్‌నవూ-సహరన్‌పుర్, ఫిరోజ్‌పుర్-దిల్లీ, ఎర్నాకుళం- బెంగళూరు మార్గాల్లో నడవనున్నాయి. నవంబర్ 8న ఉదయం 8.15 గంటలకు వారణాసిలో ప్రధాని ఈ రైళ్లకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. భారత రైల్వే ఆధునికీకరణలో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ప్రధాన మంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బనారస్-ఖజురహో వందే భారత్ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా ఖజురహోకు చేరుకుంటుంది. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే దాదాపు 2 గంటల 40 నిమిషాల ప్రయాణ సమయం ఆదా కానుంది. లఖ్‌నవూ-సహరన్‌పుర్ వందే భారత్ రైలు సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్ మీదుగా సహారన్‌పుర్ చేరుకుంటుంది. దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. దీంతో దాదాపు గంటపాటు సమయం ఆదా అవుతుంది. ఫిరోజ్‌పూర్-దిల్లీ వందేభారత్ రైలు కేవలం 6 గంటల 40 నిమిషాల్లో దిల్లీ చేరుకోనుంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్, బఠిండా, పటియాలా నగరాల మీదుగా రాజధాని చేరనుంది. ఎర్నాకుళం-బెంగళూరు వందేభారత్ రైలు 8 గంటల 40 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య సేవలందించనుంది.

# విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ

**8న సభ నిర్వహణకు పోలీసులు అనుమతి నిరాకరణ**

**హైదరాబాద్,నవంబర్6(అక్షర గళం):** ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన స్వాంతన మహాసభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. సరూర్‌నగర్, ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ మైదానాల్లోనూ సభలకు అనుమతి నిరాకరించగా.. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సభలను అనుమతించడం లేదని.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపింది. దీనిపై సమాఖ్య ఈసీ మెంబర్స్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టు ఈ అంశంపై అత్యవసర విచారణ జరుపనున్నది. ఎల్‌బీ స్టేడియంలో కాకపోతే సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియాల్లో సభను నిర్వహించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పోలీసులను కోరగా.. అనుమతి నిరాకరించారు. 8వ తేదీన అధ్యాపకుల స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కి మార్చాలని నిర్ణయించారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి మహాసభను ఎక్కడ నిర్వహించాలనేది ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించనున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ నెల 11న తలపెట్టిన విద్యార్థుల మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేసినట్లు ఈసీ కోర్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# డిప్సీలకు శిక్షణ కార్యక్రమం

**ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 6(అక్షర గళం):** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.



ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్స్‌లెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్**



**న్యూఢిల్లీ,నవంబర్6(అక్షర గళం):** టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1లీబెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం. వీరిరువురూ 1లీబెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎలాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్లు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోం దన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.



# ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

**చదువుకున్న స్కూళ్లకు వెళ్లి స్ఫూర్తి నింపాలని మోడీ సూచన**

**నూనె వాడకాలు తగ్గించేలా, ఒబిసిటీపైనా ప్రచారకర్తలుగా నిలవాని హితవు**

**న్యూఢిల్లీ,నవంబర్6(అక్షర గళం):** ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 లో విజేతగా నిలిచిన భారత జట్టు బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ

వారితో సరదాగా ముచ్చటించారు. అలాగే వారికి పలు సూచనలు చేశారు. గెలుపు అనే ఉత్సాహంలో ఉండడంతో పాటు, ప్రజల్లో క్రేజ్ ఏర్పడినందున దానిని పాజిటివ్‌గా ఉపయోగించాలన్నారు. ఎవరికి వారు తాము చదువుకున్న స్కూళ్లకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ముచ్చటించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన వారు అవుతారని ప్రధాని అన్నారు. అలాగే వారు కూడా మిమ్ములను చూసి స్ఫూర్తి పొందుతారని అన్నారు. వారినుంచి కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ తరవాత ఏవైనా మూడు స్కూళ్లను ఎంచుకుని సందర్శించాలన్నారు. అంతేగాకుండా నూనె ఉపయోగాలను తగ్గించడం, ఒబిసిటీ మీద ప్రచారం చేయడం వంటివి చేయాలని మహిళా క్రికెటర్లకు సూచించారు. ఈ క్రమంలో పలువురు తమ అభిప్రాయాలను మోడీతో పంచుకున్నారు. మోడీ పట్ల భారత స్టార్ క్రికెటర్ దీప్తి


శర్మ అభిమానం చాటుకుంది. ఆయనను నేరుగా కలవాలని ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పటికి తన కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీతో దీప్తి మాట్లాడుతూ.. 'మిమ్మల్ని కలవాలని ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్నా. ఈరోజు నేను సంతోషంగా ఉన్నాను. 2017లో మీరు మాతో ఓ మాట చెప్పారు. అవరోధాలను అధిగమించి సవాళ్లను సమర్థవంతంగా పూర్తి చేసినవాళ్లే అసలైన ఆటగాళ్లు అని మీరన్నారు. కఠినంగా శ్రమిస్తే తప్పక ఫలితం వస్తుందని చెప్పారు. మీ మాటలు, సలహాలు మాలో స్ఫూర్తిని నింపాయి' అని దీప్తి శర్మ ప్రధాని మోదీతో పేర్కొంది. ఈ క్రమంలో మోదీ లార్డ్ హనుమాన్ టాటూ మీకెలా ఉపయోగపడుతుంది? అని దీప్తిని అడిగారు. ఆమె సమాధానం ఇస్తూ.. 'నా కంటే నేను హనుమాన్‌నే ఎక్కువగా నమ్ముతాను. నా ఆట మెరుగుపడటానికి ఆయన మీదున్న నా నమ్మకం, సానుకూల దృక్పథమే కారణం' అని దీప్తి బదులిచ్చింది. కాగా మహిళల వరల్డ్‌కప్-2025లో భాగంగా సౌతాఫ్రికాతో ఫైనల్లో దీప్తి శర్మ 58 పరుగులు చేయడంతో పాటు.. ఐదు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీ ఆసాంతం మంచి ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా దీప్తి శర్మ నిలిచింది. మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించి వారి వద్ద నుంచి అనేక విషయాలను రాబట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ప్రధానితో సంభాషణ సందర్భంగా టాపార్డర్ బ్యాటర్ హర్లీన్ డియోల్ ఓ ఆసక్తికర ప్రశ్న అడిగింది. 'మీ స్కిన్ ఎప్పుడూ చాలా గ్లోగా కనిపిస్తుంది. మీ స్కిన్ టోన్ రహస్యం ఏంటి సర్..?' అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఇక ఊహించని ఈ ప్రశ్నకు ప్రధాని తొలుత ఆశ్చర్యపోయారు. 'నేను వాటి గురించి అంతగా ఆలోచించను' అంటూ సమాధానమిచ్చారు.

# ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలపై నియంత్రణ

**హైకోర్టులో కర్నాటక సర్కారుకు ఎదురుదెబ్బ**

**బెంగళూరు,నవంబర్6(అక్షర గళం):**

కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యాకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జీ పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని.. నిర్వహించే ముందు ప్రైవేటు సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు భారత జాతీయ చట్టం నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆర్‌ఎస్‌ఎస్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ.. ఉత్తర్వుల్లోని నిబంధనలు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు, మార్చ్‌లపై ప్రభావం చూపే



ఉద్దేశంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఈ ఉత్తర్వులను పునశ్చైతన్య సేవా సమస్త అనే సంస్థ ధార్వాడ్ హైకోర్టు బెంచ్‌లో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా.. ప్రజలంతా కలిసి కవాతు చేయాలనుకుంటే.. దాన్ని ఆపొచ్చా? అంటూ బెంచ్ ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై దిసభ్య ధర్మాసనం అప్పీల్ దాఖలు చేసేందుకు సింగిల్ జడ్జి న్యాయమూర్తిని ఆశ్రయించాలని సూచించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి వాదనలు వినిపిస్తూ.. ఈ ఉత్తర్వు ర్యాలీలు, ఊరేగింపులు వంటి వ్యవస్థీకృత కార్యక్రమాలకు వర్తిస్తుందని, అనధికారిక సమావేశాలకు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరసనలను ఫ్రీడమ్ పార్క్‌కు, క్రీడా కార్యక్రమాలను కంఠీరవ స్టేడియానికి పరిమితం చేసిందని పేర్కొన్నారు. పునశ్చేతన సేవా సంస్థ, వీ కేర్ ఫౌండేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అశోక్ హర్నహళ్లి వాదనలు వినిపిస్తూ.. క్రికెట్ ఆడే జట్టు సైతం ప్రతిరోజూ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ ధర్మాసనం ప్రభుత్వం అప్పీల్‌ను తోసిపుచ్చింది. ఈ అంశంపై మరోసారి ఈ నెల 17న ధార్వాడ్ బెంచ్ విచారణ జరుపనున్నది.

# ప్రాణం తీసిన బీడీ

**మంటలు అంటుకుని వ్యక్తి దుర్మరణం**

**నిర్మల్,నవంబర్6(అక్షర గళం):**

ఓ వృద్ధుడి ప్రాణాలను బీడీ బలి తీసుకుంది. మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లాలోని దండేపల్లి మండ పరిధిలోని తళ్లపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తళ్లపేట గ్రామానికి చెందిన నాగయ్య(55) తన భార్య, కుమారుడు, కోడలితో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి తన గదిలో నాగయ్య ఒంటరిగా నిద్రించాడు. బీడీ తాగే అలవాటు ఉండడంతో.. అర్ధరాత్రి వేళ వెలిగించాడు. దాన్ని ఆర్పేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. మంటలు మంచానికి అంటుకున్నాయి. దీంతో క్షణాల్లోనే బెడ్‌షీట్లకు మంటలు వ్యాపించి, నాగయ్య సజీవ దహనమయ్యాడు. కాలిన వాసన రావడంతో కుమారుడు, కోడలికి మెలకువ వచ్చింది. అప్పటికే మంటల్లో కాలిపోయిన నాగయ్యను బయటకు లాగారు. కానీ అప్పటికే ప్రాణాలొదిలాడు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# విషాహారం తిని 140 గొర్రెలు మృత్యువాత

**నల్లగొండ,నవంబర్6(అక్షర గళం):**

నల్లగొండ జిల్లా వేములపల్లిలో దారుణం జరిగింది. మేత మేస్తూ అకస్మాత్తుగా సుమారు 140 గొర్రెలు మృతి చెందాయి. పొలంలో గొర్రెలు ఎక్కడిక్కడ ఉన్నచోటనే మృత్యువాత పడ్డాయి. చనిపోయిన గొర్రెలు సూర్యాపేట జిల్లా పెనుపాడు మండలం అనంతారం, అన్నారం, దోసపాడు గొర్రెల కాపరులకు చెందినవి. గురువారం ఉదయం పొలంలో మేత మేస్తుండగా..గొర్రెలన్నీ ఒక్కసారిగా ఉన్నచోటనే చనిపోయాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరులు ఆందోళన చెందారు..ఒక్కొక్కటిగా చూస్తుండగానే 140 గొర్రెలు చనిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు భావిస్తున్నారు అధికారులు. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం అధికారులు నిర్వహించనున్నారు.

# సంపాదకీయం..

## అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు!

ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన






హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఅ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న

అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

## అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్లతో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టాగంట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు.



అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఎగాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# 38వ రోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

### సంక్షోభంలో లక్షలాది అమెరికన్ల జీవితాలు




అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు

ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# భారతీయులకు కెనడా ప్రభుత్వం తాత్కాలిక వీసాల రద్దు

భారతీయులకు జారీచేసిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అమెరికా తరవాత అంతో ఇంతో ఆశగా ఉన్న కెనడాలో సైతం ఈ మధ్యజాత్యహంకారం పెరగింది. దీంతో పార్లమెంట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్న



ఓ బిల్లు ప్రకారం కొవిడ్-19 వంటి మహమ్మారి లేదా యుద్ధ సమయాలలో విదేశీయులకు మంజూరు చేసే తాత్కాలిక వీసాలను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే కెనడా ప్రభుత్వం మాత్రం ప్రత్యేకించి కొన్ని దేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ అధికారాలను ప్రయోగించాలని భావిస్తున్నట్లు సీబీసీ న్యూస్ వెల్లడించింది. విధానంలోని లోపాలను ఉపయోగించుకుని మోసపూరితంగా తాత్కాలిక వీసాలు పొందకుండా అడ్డుకునే అధికారాలను కూడా ఈ బిల్లులో పొందుపరచాలని కెనడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఇమిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా(ఐఆర్‌సీసీ), కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీస్(సీబీఎస్ఏ) నివేదికలను ఉటంకిస్తూ సీబీసీ తెలిపింది. కెనడా ప్రభుత్వం ప్రత్యేకంగా భారత్, బంగ్లాదేశ్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొంది. తాత్కాలిక నివాసులలో ఉద్యోగులు, అంతర్జాతీయ విద్యార్థులతోపాటు సందర్శకులు కూడా ఉంటారు. కెనడా సరిహద్దులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్‌కు సమర్పించింది. సంబంధిత మంత్రికి అపారమైన అధికారాలను కట్టబెట్టే స్ట్రాంగ్ బార్డర్స్ బిల్లుకు లిబరల్ ప్రభుత్వం ఆమోదించిన పక్షంలో వీసా దరఖాస్తులు భారీ స్థాయిలో రద్దయ్యే అవకాశం ఉందని ఇమిగ్రేషన్ న్యాయవాది సుమిత్ సేన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత, తాత్కాలిక వలసలకు అడ్డుకట్ట వేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం కోసం వేచి ఉంది. కెనడా కళాశాలల్లో చదువుకునేందుకు పర్మిట్ల కోసం వచ్చిన భారతీయ దరఖాస్తులలో దాదాపు 74 శాతం దరఖాస్తులు ఈ ఏడాది ఆగస్టులో తిరస్కరణకు గురైనట్లు రాయిటర్స్ వెల్లడించింది. దశాబ్ద కాలంగా కెనడాలో చదివే అంతర్జాతీయ విద్యార్థులలో అత్యధికులు భారతీయులే ఉంటున్నారు. అయితే ఈ ఏడాది ఆగస్టులో వీసా దరఖాస్తుల తిరస్కరణకు గురైన విద్యార్థులలో కూడా భారతీయులే అత్యధికంగా ఉండడం గమనార్హం. 2023 ఆగస్టులో సుమారు 32 శాతం దరఖాస్తులు మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. కెనడా ప్రభుత్వం ఈ నెలలోనే తన ఇమిగ్రేషన్ ప్రణాళికను వెల్లడించనున్నది. దేశంలోకి విదేశీయుల ప్రవేశాన్ని తగ్గించాలని ప్రభుత్వంపై దేశీయంగా ఒత్తిడి పెరుగుతున్నది. జారీ అయిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేసేందుకు ప్రభుత్వానికి అధికారాలు కట్టబెట్టే బిల్లుపై 300కి పైగా పౌర సంఘాలు తీవ్ర నిరసన తెలియచేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేయడం ద్వారా కెనడా ప్రభుత్వానికి దేశంలో ఉంటున్న విదేశీయులందరినీ ఇక్కడి నుంచి తరలించే అధికారాలు లభిస్తాయని ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేసే అధికారాన్ని పొందడం ద్వారా ప్రభుత్వం పెరిగి పోతున్న పెండింగ్ వీసా దరఖాస్తుల సంఖ్యను తగ్గించాలని భావిస్తోందని ఇమిగ్రేషన్ న్యాయవాదులను ఉటంకిస్తూ బీబీసీ తెలిపింది. ఆశ్రయం కోరుతూ భారతీయులు సమర్పిస్తున్న దరఖాస్తులు భారీగా పెరిగిపోవడమే భారతీయులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. 2023 మేలో కేవలం నెలకు 500 లోపలే ఈ దరఖాస్తుల సంఖ్య ఉండగా 2024 జూలైలో ఇది దాదాపు 2,000కి పెరిగిపోయింది.

భారత్ నుంచి వచ్చే తాత్కాలిక వీసా దరఖాస్తులను తనిఖీ చేయడం వల్లే దరఖాస్తుల ప్రాసెసింగ్ కుంటుపడుతున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. 2023 జూలై చివరి నాటికి వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్ సగటు సమయం 30 రోజులు ఉండగా మరుసటి సంవత్సరానికి అది 54 రోజులకు పెరిగింది. ఈ కారణంగా వీసా ఆమోదాలు 2024లోనే బాగా తగ్గిపోయాయి. జనవరిలో 63 వేల దరఖాస్తులను ఆమోదించగా జూన్‌లో అది 48 వేలకు పడిపోయింది.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం




మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

### సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు

మెక్సికో: మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచౌకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి..? మహిళల వ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసే హక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.





# వరల్డ్ కప్ విజేతకు అరుదైన గౌరవం..

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారిగా ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాలోని క్రీడాకారులకు పలువురు ప్రముఖులు, క్రీడా సంస్థలు బహుమతులను ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ భారత జట్టుకు చెందిన స్టార్ వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్‌కు అరుదైన బహుమతిని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆమె అద్భుత



ప్రదర్శనకు గుర్తింపుగా గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహూకరించనున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్, ప్రపంచకప్ విజయంలో తన మెరుపు బ్యాటింగ్‌తో కీలక పాత్ర పోషించారు. ఈ గొప్ప ప్రదర్శనకు గుర్తింపుగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఆమెను ఘనంగా సన్మానించాలని నిర్ణయించింది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, రిచా ఘోష్‌కు గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ బంతి, బ్యాట్‌పై భారత పురుషుల జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, అలాగే మహిళల క్రికెట్ దిగ్గజ క్రీడాకారిణి ఝులన్ గోస్వామి సంతకాలు చేసి అందించనున్నారు. రిచా ఘోష్‌ను సన్మానించే ఈ నిర్ణయంపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ హర్షం వ్యక్తం చేశారు. “రిచా ఘోష్‌ను గౌరవించడం అసోసియేషన్‌కు చాలా గర్వకారణం. ఆమె తన అద్భుత ప్రదర్శనతో బెంగాల్‌కే కాకుండా యావత్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది,” అని గంగూలీ అన్నారు. “రిచా ప్రపంచ వేదికపై అద్భుతమైన ప్రతిభ, సంయమనం, పోరాట స్ఫూర్తిని చూపింది. భారత క్రికెట్‌కు ఆమె చేసిన ఈ గొప్ప సహకారానికి గుర్తుగా, గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్ అందించడం మా తరపున ఒక చిన్న గౌరవం మాత్రమే” అని గంగూలీ అన్నారు. మహిళల ప్రపంచకప్‌లో రిచా ఘోష్ బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియా విజయంలో ముఖ్యమైంది. ఈ టోర్నమెంట్‌లో రిచా 8 ఇన్నింగ్స్‌లలో మొత్తం 235 పరుగులు చేసింది. ఆమె పరుగులు చేసిన విధానం మరింత ముఖ్యం. ఆమె 133.52 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసింది, ఇది ఆ టోర్నమెంట్‌లో ఉత్తమ స్ట్రైక్ రేట్గా నమోదైంది. కీలకమైన మ్యాచ్‌లలో చివర్లో వచ్చి ఆమె బాదిన బౌండరీలు, సిక్సర్లు భారత జట్టుకు ఎన్నో విజయాలను అందించాయి. టోర్నమెంట్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 క్రీడాకారులలో రిచా కూడా ఉంది.

## భాగస్వామ్యాలను నమోదు చేయకపోయాం

### ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్

భాగస్వామ్యాలను నమోదు చేయకపోవడంతోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ అన్నాడు. ఒకటి, రెండు భాగస్వామ్యాలు నమోదై ఉంటే ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 48 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన మిచెల్ మార్ష్.. 167 పరుగుల లక్ష్యం ఛేదించాల్సిందని అభిప్రాయపడ్డాడు. ‘బ్యాటింగ్‌కు దిగేటప్పుడు 167 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా ఛేదిస్తామని అనుకున్నా. కానీ పిచ్ బ్యాటింగ్‌కు అంత అనుకూలంగా లేదు. సవాళ్లు ఎదురయ్యాయి. కానీ ఇది ఛేదించాల్సిన లక్ష్యమే. ఇలాంటి కండిషన్స్‌లో ఒకటి, రెండు భాగస్వామ్యాలు అవసరం. కానీ మేం వాటిని నమోదు చేయలేకపోయాం. భారత్ మాత్రం అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల్లో వారికి తిరుగు లేదు. వారిది వరల్డ్ క్లాస్ టీమ్. ఏ మ్యాచ్‌లోనైనా పూర్తి శక్తివంతమైన జట్టుతో ఆడాలని ఎవరైనా అనుకుంటారు. కానీ మా ఆటగాళ్లకు ఒక పెద్ద సిరీస్(యాషెస్) ఉంది. దాంతో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాం. ఇలాంటి హై ఇంటెన్స్ ఉన్న మ్యాచ్‌ల్లో అవకాశం ఇస్తే వారికి ఉపయోగపడుతుందనేది నా అభిప్రాయం.’ అని మిచెల్ మార్ష్ చెప్పుకొచ్చాడు.




# ఆసీస్ చిత్తు..

- నాలుగో టీ20లో సూపర్ విక్టరీ • 48 పరుగుల తేడాతో విజయం
- అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు • 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం
- మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్

క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే



చేసింది. అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ(5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తి సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.

# డబ్ల్యూపీఎల్ 2026 రిటెన్షన్ లిస్ట్ విడుదల..

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్?లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ ధర కేటాయించారు. మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ. 3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ. 2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను





ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం. మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంచైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్?ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం. ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ. 2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ. 1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ. 3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ అట్టిపెట్టుకుంది. ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్

# ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ ఉద్దేశం లేదు

### సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి

ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా..? లేదా..? అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.



# అది మీడియా సృష్టి

**- అడవి శేష్**



బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

# కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత



శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్

రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.

# వీడిన ఉత్కంఠ





## 15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

# అఖండ-2లో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు



తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.



# తెలుగులోకి మోనాలిసా ఎంట్రీ




సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు.. మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్‌గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్‌గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్‌గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.

# గూస్‌బంప్స్ తెప్పించిన 'జటాధర' సెకండ్ ట్రైలర్

సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'జటాధర' మూవీ ఈనెల 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. మూవీ ప్రమోషన్ లో భాగంగా మేకర్స్ ఇప్పటికే ఓ ట్రైలర్ విడుదల చేసిన మేకర్స్ ..బుధవారం మరో ట్రైలర్ విడుదల చేశారు. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ యాక్షన్ అడ్వెంచర్, హర్రర్ ఫాంటసీ మూవీగా తెరకెక్కించారు. బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషించారు.జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం 'జటాధర' అనంత పద్మనాభ

స్వామి ఆలయం స్ఫూర్తితో కథనం సాగుతూ ధన పిశాచి దుశ్చర్యలు, దానిని ఎదుర్కొనేందుకు హీరో సాహసాలు ట్రైలర్‌లో కనిపించాయి. ఆ బ్రహ్మదేవుడి సృష్టిలో చీకటి కోణం ధన పిశాచి అన్న డైలాగ్ ..బలి సరిపోలేదురా అంటూ ధన పిశాచి దాడికి దిగడం వంటి సన్నివేశాలు విజువల్ వండర్ గా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. ఆధ్యాత్మిక అంశాలు, హర్రర్ సంఘటనలకు కుటుంబ భావోద్వేగాలను మిక్స్ చేసి రూపొందించిన సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని ట్రైలర్ స్పష్టం చేసింది. మొత్తంగా మూవీ నుంచి వచ్చిన సెకండ్ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచేదిగా ఉంది.



PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154